**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 22 మే 2025 పేజీలు : 6 వేల : 2.00


## విధులకు కట్టుబడి ఉండండి

## క్రమశిక్షణ పాటించండి...



అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కొందరు.పరిధి దాటి ప్రవరిస్తుండడం, హద్దులను మరిచి అత్యుత్సాహం ప్రదర్శిస్తుండడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. వారు తమ విధులకు కట్టుబడి ఉండాలని, సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించింది. బహిరంగ సభల్లో మితిమీరిన జోక్యం చేసుకోవద్దని, హుందాగా వ్యవహరించాలని హెచ్చరించింది. సమూహాలు, బహిరంగ సభల్లో పాల్గొనడంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని తెలిపింది. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉదంతాల నేపథ్యంలో సర్కారు ఈ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని అఖిలభారత అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు. విధులకు కట్టుబడి, హద్దుల్లో ఉండాలని పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం రెండు వేర్వేరు అంతర్గత ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కొంతమంది అధికారులు బహిరంగ సభలు, ప్రజా సమూహాల్లో అనుచితంగా ప్రవర్తించిన ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని ప్రభుత్వం తెలిపింది. నిజానికి రాష్ట్రంలో అధికారులు మితిమీరి ప్రవర్తిస్తున్న సంఘటనలు గత కొంతకాలంగా ఉంటున్నాయి. ఓ ఐఏఎస్ అధికారి. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లకు మొక్కే ప్రయత్నం చేశారు. మరో ఐఏఎస్ అధికారి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఓ శాఖ విభాగాధిపతి (హెచ్‌వోడీ)గా పనిచేసిన అధికారి.. ఓ పార్టీకి అనుకూలంగా పని చేశారు. ఎన్నికల్లో పోటీకి టికెట్ సాధించే క్రమంలో ఆయన ఆ పార్టీకి వంత పాడారు. ఇలాంటి ఉదంతాలు ఐఏఎసలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని, వారి సేవలను ప్రశ్నార్థకం చేస్తాయని ప్రభుత్వం తెలిపింది. ప్రజల్లో విశ్వాసం కోల్పోయేలా చేయడమే కాకుండా... అధికారుల సేవల సామర్థ్యాన్ని కూడా తక్కువ చేస్తాయని పేర్కొంది.విధులకు బద్ధులై ఉండాలి..'అఖిల భారత సర్వీసు ప్రవర్తనా నియమావళి-1968'లోని రూల్ 3(1) ప్రకారం అఖిల భారత అధికారి పూర్తి వినయ విధేయలతో ఉండాలని, విధులకు బద్ధులై ఉండాలని, ఎలాంటి బహిరంగ సభల్లో పాల్గొనకూడదని ప్రభుత్వం తెలిపింది. వృత్తిపరమైన ఉన్నత విలువలను పాటించాలని, ప్రజలతో మాట్లాడే సందర్భాల్లో, వృత్తిలో భాగంగా పూర్తి మర్యాద పాటించాలని ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని పేర్కొంది. అధికారులు, ఉద్యోగుల మితిమీరిన ప్రవర్తన వల్ల తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఇది ఉద్యోగులకు వ్యక్తిగతంగా నష్టం చేయడమే కాకుండా ప్రభుత్వ ప్రతిష్ఠను కూడా దిగజారుస్తుందని తెలిపింది. 'తెలంగాణ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్-1964'లోని రూల్ 3 ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు క్రమశిక్షణ, నిష్పాక్షికత, సమగ్రతను పాటించాలని గుర్తు చేసింది. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా ఏ ఒక్క ఉద్యోగీ ప్రవర్తించకూడదని, అసభ్య పదజాలాన్ని వాడరాదని హెచ్చరించింది. ఎలాంటి అపసవ్య పద్ధతులను అనుసరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు అన్ని శాఖల విభాగాధిపతులు ఈ విషయాన్ని తమ అధికారులు, ఉద్యోగులకు తెలియజేయాలని సూచించింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూరా కాంగ్రెస్ జెండా

## ఎగురవేయాలి :మంత్రి పొన్నం




కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, గిరిజనలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు కొనసాగిస్తుందని, వీటిని గ్రామగ్రామాన ప్రజల్లో వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే హుస్నాబాద్ ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షులు మండల ధర్మయ్య, ఏఎంసీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజ్ శంకర్, శెట్టి సుధాకర్, చింతకింది శంకర్, కర్ర రవీందర్, పిల్లి రాజన్న, గోరిట్యాల లక్ష్మణ్, పాము శ్రీకాంత్,అన్నాడు జీవన్ రెడ్డి, కాంతల శివ రెడ్డి, సనత్ రెడ్డి, బినవేణి రాకేష్, అబ్దుల్ రఫీ,మంద శ్రీనాథ్, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సింగపూర్, హాంగ్ కాంగ్‌లో కరోనా

## కొత్త వేరియంట్ కలకలం




సింగపూర్, హాంగ్ కాంగ్‌లో కరోనా కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తున్నది.కొత్త వైరస్‌ను జేఎన్.1 వేరియంట్‌గా గుర్తించారు. ఒమిక్రాన్ బీఏ.2.86 నుంచి ఇది మార్పు చెందింది. కొత్త వేరియంట్‌తో సింగపూర్‌లో కేసులు భారీగా పెరిగిపోయాయి. ఈ నెల మొదటి వారంలోనే 14,200 కేసులు నమోదయ్యాయి. హాస్పిటళ్లన్నీ పేషెంట్లతో నిండిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తమై వైరస్ వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వైరస్ అడ్డుకట్టకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, హాంగ్ కాంగ్ లోనూ కొత్త వేరియంట్ వ్యాప్తి చెందింది. ఈ నెలలో హాంగ్ కాంగ్ లో మొత్తం 1,042 కరోనా కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొత్త వేరియంట్‌తో 31 మంది చనిపోయారు. గత 12 నెలల్లో కరోనా వైరస్‌తో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. సింగపూర్, హాంగ్ కాంగ్‌లో కరోనా కేసులు పెరిగిపోయిన నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది.కేంద్ర వైద్యశాఖ దేశంలోని పరిస్థితిపై సోమవారం సమీక్ష నిర్వహించింది. దేశంలో పరిస్థితి ప్రస్తుతం సాధారణంగానే ఉందని అధికారులు తెలిపారు. మన దేశంలో ఈ నెల 12 నుంచి 167 కొత్త కేసులు నమోదయ్యాయి. కేరళలో 69, మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34, కేరళలో 8, గుజరాత్ లో 6, ఢిల్లీలో 3, హర్యానా, రాజస్థాన్, సిక్కింలో ఒక్కో కేసు నమోదయ్యాయి. ప్రస్తుతం దేశంలో మొత్తం 257 కరోనా కేసులు ఉన్నాయని అధికారులు తెలిపారు.

## కొండగట్టు అంజన్నకు

## భద్రాద్రి రామయ్య తరుపున లాంఛనాలు




కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య తరుపున లాంఛనాలను ఈవో రమాదేవి అందజేశారు. హనుమజ్జయంతి సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన ఈవో పరిపాలన సిబ్బందితో కలిసి కొండగట్టు ఆలయ అధికారులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. భద్రాచలం రామాలయంలో అంతకుముందు ఉదయం ఆంజనేయస్వామికి పంచామృతాలో అభిషేకం చేసి, హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. అప్పాల, తమలపాకులు, నిమ్మకాయల మాలలను నివేదించారు. సీతారామచంద్రస్వామికి బేడా మండపంలో నిత్య కల్యాణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణలోని పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు




తెలంగాణలోని పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.


MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్త్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్ ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME
**కార్తికేయ సోలార్ పవర్**

సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ

కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది

SBI Union Bank of India TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## రోగులకు అంకిత భావంతో సేవలందించాలి



**-ఎమ్మెల్యే మాణిక్ రావు..**

**జహీరాబాద్, వే 21 (మన వార్తా):** రోగులకు అంకిత భావంతో సేవలు అందించాలని జహీరాబాద్ నియోజకవర్గం శాసన సభ సభ్యులు కే మాణిక్ రావు వైద్యులకు సూచించారు. జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే మాణిక్ రావు సందర్శించి, ఆసుపత్రి లోని పలు విభాగాలను పరిశీలించారు. ఆయా వైద్య చికిత్సల కొరకు వచ్చిన రోగులతో ఎమ్మెల్యే మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులు, మాత్రలు, పూర్తిస్థాయిలో అందించక పోవడంతో బయట నుండి తెచ్చుకుంటున్నట్లు తెలిసిందని, అలాంటి ఇబ్బందులు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఇక నుండి ప్రతి నెల ఆసుపత్రిని సందర్శిస్తానని, ప్రతి విభాగాన్ని పరిశీలిస్తానని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రతి నెల జీతం రూపంలో తీసుకుంటున్న డబ్బులు ప్రజల కష్టార్జితమని, అలాంటప్పుడు ప్రజలకు అంకిత భావంతో సేవలు అందించాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఎమ్మెల్యే తో పాటు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గిరి, సిబ్బంది, బిఆర్ఎస్ తాజా మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మొహియుద్దీన్, నాయకులు బండి మోహన్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపి



**జహీరాబాద్, వే 21 (మన వార్తా):** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి కీ.శే. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఈ వర్ధంతి కార్యక్రమంలో ఎంపి పాల్గొని మాట్లాడారు. రాజీవ్ గాంధీ భారత దేశానికి నూతన దిశను చూపిన మహా నాయకుడని, 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరి పోసిన ప్రజా నాయకుడన్నారు. ప్రజా స్వామ్యాన్ని గౌరవించి గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారని, ఆయన కలలను సాకారం చేయడానికి కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్ర శేఖర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రామ లింగారెడ్డి, మాక్సూద్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, నాయకులు సామెల్, చంద్రశేఖర్ పాటిల్, తిరుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ అశోక్, హుగెల్లి రాములు, శుక్లవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్, జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన వరంగల్ సిపి



**హనుమకొండ వే21(మనవార్త ప్రతినిధి):**జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మూడ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ నిర్వహించిన మొదటి ఆల్ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహాకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గోన్నారు.

### పదోతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన రిలయన్స్ ట్రెండ్స్



**వేములవాడ , మే 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణం లోని ట్రెండ్స్ షాపింగ్ మాల్ లో. బుధవారం రోజున ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ట్రెండ్స్ షాపింగ్ మాల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శాలువాత సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని అలాగే పై తరగతుల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు విద్యార్థులను వారిలోని ప్రతిభను ప్రోత్సహించేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమానికి సహకరించిన కేరళ మోడల్ స్కూల్ పాఠశాల యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ ఉమైర్ ఇషక్ , స్టాఫ్ నవ్య ,ప్రవీణ్,హరీష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోకు సత్కారం..



**శంకరపట్నం:వే21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం నూతన తహసీల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సురేఖను బుధవారం తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు మోరే గణేష్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త మావునూరి గణేష్,ఆర్ఐ లు బాలకిషన్,ప్రత్యూష,సర్వేయర్ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## దివంగత రాజీవ్ స్ఫూర్తితో యువత దేశ ఐక్యత, సమగ్రతలపై దృష్టి పెట్టాలి



**-మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ ది...**

**-గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్..**

**గజ్వేల్ మే 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** దివంగత ప్రధానీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ ఐక్యత సమగ్రతలపై దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను దేశ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించిన ఉగ్రముకలను మట్టుబెట్టించిన ఘనత వారికే దక్కుతుండగా, చివరకు వారి తుపాకి గుండ్లకు బలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీలకు నేరుగా నిధులు చేర్చిన ఘనత దివంగత రాజీవ్ గాంధీకి దక్కుతున్నట్లు తెలిపారు. అయితే దేశాన్ని ఆధునికరించాలనే లక్ష్యంతో కంప్యూటరీకరణపై దృష్టి సాధించగా, టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమాచార విప్లవ పితామహుడుగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు పేరిట విభజించి పాలిస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి నక్క రాములు, కర్ణకర్ రెడ్డి, గుంటుకు శీను గాడేపల్లి శీను, నక్క రేగొండ గౌడ్, అజ్గర్, కిష్ఠ రెడ్డి, ఆంజాత్, ఉడెం శ్రీను, చేపల శేఖర్, దప్పు గణేష్, శివుడు జహంగీర్ హసన్ బాల్రెడ్డి అరుణ్ మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ పట్టణం తిప్పాపురం లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది



**-భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం, పట్టణ, అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య..**

**వేములవాడ , మే 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు. టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరంపు రాకేష్ నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్, నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జైనూర్ మే 21 ( మాన వార్త )** ప్రతినిధి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షైక్ అబ్దుల్ ముకీద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నివాళులు అర్పించడం జరిగింది ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన ధీరోద్ధాత, ఆధునిక భారత నిర్మాత నవయువ స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రా శేకు , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ వసిమ్ , తాజా ఎంపీటీసీ హైమద్ ఖాన్ కోట్నాక దౌలాత్ గారు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భుజంగరావు ,మైనార్టీ మండల టౌన్ అధ్యక్షులు షైక్ ఇస్లాం, ఆత్రం యాదవ్ రావు ,గోపీచంద్ ,అడా అమృత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ మండల మహిళ సమైక్య కార్యవర్గం ఎన్నిక



**మనోహరాబాద్ మే, 21(మన వార్త ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్.)** మనోహరాబాద్ మండల మహిళ సమైక్య ఎన్నికలు బుధవారం సమైక్య కార్యాలయంలో నిర్వహించినట్లు ఎన్నికల అధికారి ఏపిఎం పెంట గౌడ్ తెలిపారు. మండలంలోని 25 గ్రామ మహిళ సమైక్య సంఘాల అధ్యక్షులు తమ ఓటు హక్కును ఈ ఎన్నికలలో వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. నూతన అధ్యక్షురాలుగా బి.లత, కార్యదర్శిగా పి. రాణి, కోశాధికారిగా సువార్త లు ఎన్నికైనట్లు పెంట గౌడ్ తెలిపారు. మండల మహిళ సమైక్య అభివృద్ధికి అలాగే గ్రామ సంఘాల మహిళా సమాఖ్య సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అధ్యక్షురాలుగా ఎన్నికైన బి.లత,కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు విజయలక్ష్మి, కృష్ణవేణి, శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్ మంజుల పాల్గొన్నారు.

## టీపీసీసీ. పరిశీలకుడు. ప్రమోద్ కుమార్ కి. నామినేషన్ పత్రాన్ని అందజేసిన



**-లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన. కొప్పుల రమేష్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 21 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. ప్రముఖ హోటల్. సూర్యా ప్యాలెస్ లో. కొత్తగూడెం నియోజకవర్గ. స్థాయి. మీటింగ్లో. పాల్వంచ లక్ష్మీదేవి పెల్లి చుంచుపల్లి సుజాతనగర్. కొత్తగూడెం. మండలాలకు సంబంధించిన. కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. డిసిసి అధ్యక్షులు. పోదాం వీరయ్య నాయకత్వంలో. ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. 2017 ముందు నుంచి. పనిచేసిన కార్యకర్తలకు. అవకాశం కల్పించాలని. గ్రూపులకు అతీతంగా పదవుల కేటాయించాలని. టీపీసీసీ పరిశీలకులు ముందు వారు ఆవేదన వ్యక్తం చేసినా కార్యకర్తలు. ఈ యొక్క కార్యక్రమంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్. చింతిరాల రవికుమార్. పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. కోనేరు చిన్ని. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కృష్ణ. సిరంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**చిన్న శంకరంపేట మే 21(మన వార్త ప్రతినిధి నరేందర్)** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు బుధవారం మండలంలోని గజ గట్లపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి లతో కలిసి ఆయన ఆవిష్కరించారు, గౌవలపల్లి చౌరస్తాలో ఆయనకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు, అనంతరం భారీగా బైక్ ర్యాలీతో గజగట్లపల్లి గ్రామానికి చేరుకున్నరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి శశిధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, టిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి గారి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, రామాయంపేట సొసైటీ చైర్మన్ భారీ చంద్రం, లక్ష్మారెడ్డి, సుధాకర్ నాయక్, లాలు నాయక్,బాగా రెడ్డి, మంచాల లక్ష్మణ్, ప్రభాకర్ తోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు...



**శంకరపట్నం:మే21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ,మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బస్వయ్య మాట్లాడుతూ..ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు.నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,మాజీ ఉప సర్పంచ్ లు వెంగళ శ్రీనివాస్,అడితం కుమార్, నాయకులు గొట్టే మధు,సంపత్,శ్రీనివాస్ రెడ్డి,బొంతల శ్రీనివాస్,చల్లా రాజ్ కుమార్,బోగ అరుణ్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**శేరిలింగంపల్లి, మే 21 (వాన వార్త ప్రతినిధి)** నలభైసంవత్సరాల వయసులో భారతదేశపు అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి గా రాజీవ్ గాంధీ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడిగా నిలిచారు అని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. భారతదేశపు గొప్ప కుమారుడు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం,పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం,టెలికాం మరియు ఐటీ విప్లవం,కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు,శాంతి ఒప్పందాల కొనసాగింపు,మహిళా సాధికారత,సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.తన తల్లి మరియు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,బాష్పక యాదగిరి,మారేల శ్రీనివాస్,జహంగీర్,నగేష్ నాయక్,మహిళల అధ్యక్షులు,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,ఆయాజ్ ఖాన్,శేఖర్ ముదిరాజ్,నరేందర్ గౌడ్,సౌందర్య రాజన్,విజయ్ భాస్కర్ రెడ్డి, కూన సత్యం గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కావూరి ప్రసాద్, సురేష్ యాదవ్, చంద్ర శేఖర్ రెడ్డి,వినోద్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు వారి టీం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ బ్రాండింగ్



**శేరిలింగంపల్లి, మే 21 (వాన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలుగా మార్చడంలో తీవ్ర నిబద్ధత కలిగి ఉన్నారు, అధునాతన రోగి సంరక్షణ మరియు అసాధారణ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ దృష్టిని సాధించడానికి అధికారులు ముందస్తుగా ఆసుపత్రులను సందర్శిస్తున్నారు.ఈ చొరవలో డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ తెలంగాణ కమిషనర్ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు.తెలంగాణ రాష్ట్రం నుండి 40 ఆసుపత్రులను ఎంపిక చేశారు, వాటిలో 3 ఆసుపత్రులు రంగారెడ్డి జిల్లా నుండి ఉన్నాయి.1.కొండాపూర్ జిల్లా ఆసుపత్రి, 2.వనస్థలిపురం .షాద్‌నగర్. రోగి సంరక్షణ మరియు ఆసుపత్రి సేవలను మెరుగుపరచడానికి మెరుగైన చర్యలను సూచించారు, ఇది సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం మరియు మెరుగైన మరియు అధునాతన రోగి సంరక్షణ కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం ద్వారా ఈ ఆసుపత్రులకు సానుకూల బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించడంలో దోహదపడుతుంది అని ఆయన తెలిపారు

## సాఫ్ట్ బాల్ క్రీడాకారిని పోలేపల్లి నాగలక్ష్మి కి అభినందనలు వెల్లువ



**హసన్ పర్తి మే21(మనవార్త ప్రతినిధి):**గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి, తండ్రి పోలేపల్లి రాజు పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ, మే21(మనవార్త ప్రతినిధి):**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా

## రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు




**-రక్తదానం ప్రాణదానం తో సమానమన్న ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు..**

**హనుమకొండ మే21(మనవార్త ప్రతినిధి):**నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు.తదనంతరం తలసేమియా వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని సందర్శించి వారికి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్, నాగరాజు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు ఈవి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అశ్విన్ రాథోడ్,రమాకాంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ నేహాల్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ యూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాసిడ్ తో నోరు కడగాల్సి వస్తుంది జాగ్రత్త కేటీఆర్



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండ లో మాట్లాడిన మాటలు చూస్తుంటే ప్రజలు ముక్కుమీద వేలు వేసుకునేలా ఉన్నాయన్నారు. మరొకసారి ఎమ్మెల్యేలు , మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత మదం తో కేటీఆర్ పిచ్చి ఎక్కి మాట్లాడుతున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు సంక్షేమం , ఓ వైపు అభివృద్ధి చేస్తుంటే నల్గొండ కు వచ్చి అవాకులు చెవాకులు మాట్లాడుతూన్న కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవలన్నారు.నల్లగొండ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట రెడ్డి. గురించి..ఎమ్మెల్యేల గురించి నోరు జారీ మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. తెలంగాణలో ప్రాజెక్టుల పై తాగు , సాగు నీటి పై సమీక్ష సమావేశలతో ప్రాజెక్టులను , కాల్వలను ముందుకు తీసుకొని పోతుంటే మంత్రుల గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. మీ పది ఏళ్ల పాలన లో ఎక్కడ అభివృద్ధి కాలేదన్నారు. మీ పది ఏళ్ల పాలనలో మీ యయ్య , మీ బావ , చెల్లె దోపిడీకి తెలంగాణ నష్టానికి గురైందన్నారు.నల్గొండ జిల్లా మంత్రులు , ఎమ్మెల్యే ల గురించి మాట్లాడే నైతిక విలువలు మీకు లేవన్నారు.నల్లగొండ జిల్లా అన్నం పెట్టే జిల్లాగా మారింది దాన్ని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు చేసిన అప్పులు తీర్చుకుంటు రేవంత్ రెడ్డి అన్నిటినీ సరిదిద్దుకుంటూ పాలనా అందిస్తున్నారని అన్నారు. మీవి కమిషన్ల దందా..కాళేశ్వరం దందా..లిక్కర్ దందా..మిషన్ భగీరథ స్కామ్ , గోర్ల , బర్ల స్కామ్ లన్ని స్కాములను గుర్తు చేసి వెయ్యి ఎలుకలు తీన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్టు కేటీఆర్ మాటలు ఉన్నాయన్నారు. మరొక సారి ఎమ్మెల్యేలు , మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోటిలో యాసిడ్ పోసి కలుగుతాయని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**-విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి...**

**-బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి...**

**-టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**-ట్రైనింగ్ టీచర్లకు పలు సూచనలు..సలహాలు. . .**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి టీచర్లకు పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు. టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. తరతరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని , విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సంబంధిత ట్రైనర్లు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు



**–ఈ పుష్కరాల ప్రత్యేక బస్సులకు మహాలక్ష్మి పథకం వర్తించదు..**
**–యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్ మురళీ కృష్ణ ఒక ప్రకటనలో వెల్లడి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి ఎచ్ మురళీ కృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. యాదగిరిగుట్ట , భువనగిరి మరియు ఆలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి 12 సంవత్సరాల కొకసారి జరిగే ఈ సరస్వతి పుష్కరాలకు శనివారం అనగా 24-05-2025 న యాదగిరిగుట్ట డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సులు ఉదయం 5 గంటలకు యాదగిరిగుట్ట నుండి బయలుదేరి 5:30 గంటలకు భువనగిరి , 6:30 కు ఆలేరు నుండి బయలు దేరుతాయని ఆయన అన్నారు. ఈ పుష్కరాల ప్రత్యేక బస్సులకు మహాలక్ష్మి పథకం వర్తించదని ఆయన తెలిపారు. పెద్దలకు రూ! 900/- మరియు పిల్లలకు రూ! 500/- చొప్పున చార్జీ చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్ళే ప్రతి బస్సుకు 40 మంది , ప్రయాణికులు/ భక్తులు తప్పనిసరిగా ఉన్నచో పుష్కరాలు పూర్తి అయ్యేవరకు ప్రతి రోజూ బస్ సౌకర్యం ఉంటుందని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్ళే భక్తులు/ ప్రయాణికులు సరస్వతి పుష్కర స్నానం,కాళేశ్వర,ముక్తేశ్వర స్వామి దర్శనం,ఘనపూర్ (ఘనేశ్వరాలయం),రామప్ప,వేయి స్తంభాల గుడి భద్రకాళి ఆలయం ప్రదేశాలు చూసే అవకాశం కలదని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్ బుకింగ్ కొరకు పోన్ నెంబర్లు 891995084 7382836203 7382835016 సంప్రదించాలని ఆయన కోరారు.

## ఈనెల 25న గ్రామ పాలన అధికారుల రాత పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**–పరీక్ష కేంద్రాలను పరిశీలించి జిల్లా కలెక్టర్...**
**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ , త్రాగునీరు , తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా , పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి , కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



**గజ్వేల్ మే 21( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు అని, అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టడానికి వారు చేసిన కృషి మరువలేనిదని కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో భారతదేశం రాణించడానికి వారు ఎంతో కృషి చేశారని, వారు చేసిన కృషి గొప్పదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, శాంతం స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకం శ్రీనివాస్, నాయిని శ్రీను, జయల వేణుగోపాల్, అరికల స్వామి, అరికల కనకయ్య, గౌరప్ప, స్వామి, అజ్మీర్, అమర్ సింగ్, భానోత్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సేవల క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ లో అన్ని జిల్లాల్లో ఉత్తమ జిల్లాగా మెదక్ జిల్లా ఎంపిక



**–రాష్ట్రం లోనే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నర్సాపూర్..**
**–జిల్లా ఎస్పి శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ వెల్లడి...**

**తూప్రాన్ ,మే 21 (మన వార్త ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**

పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ జనవరి 09 2025 తేదిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను రాష్ట్ర గౌరవ %ణ్యూ% శ్రీ జితేందర్ ఐపీఎస్ గారి చేతుల మీదగా ఆవిష్కరించారు. జనవరి నుండి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంక్ ను పొందుపరచడం జరిగింది. అందులో జిల్లాలో మెదక్ జిల్లా మొదటి స్థానం ఎంపీక కావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈరోజు డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్టిఫికేషన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి అదనపు ఎస్పీ శ్రీ.ఎస్ మహేందర్ రాష్ట్ర గౌరవ డిజిపి జితేందర్ చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది అన్నారు.సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్రంలోనే 10 ఉత్తమ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లాకు చెందిన రెండు పోలీస్ స్టేషన్లు ఉండడం మెదక్ జిల్లా పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలకు నిదర్శనమనిఅన్నారు.అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కి 1 స్థానం మరియు తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ స్థానం పొందడం జరిగింది. ఆయా పోలీస్ స్టేషనులకు చెందిన %బానూ% లు నర్సాపూర్ ఎసై లింగం మరియు తూప్రాన్ ఎసై శివానందం సర్టిఫికెట్ను రాష్ట్ర గౌరవ డిజిపి జితేందర్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది.అదేవిధంగా ఫోక్సో కేసులలో %×ూ% గా ఉండి 60 రోజుల లోపే ఎక్కువగా చార్జ్ షీట్లను వేసినందుకు గాను తూప్రాన్ డిఎస్పి ఎస్ వెంకట్ రెడ్డికి రాష్ట్రంలోనే రెండో స్థానం పొంది గౌరవ అడిషనల్ డీజీపీ శ్రీ అనిల్ కుమార్ చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది.

# నేడు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు

**–యాదాద్రి జిల్లాలో 15 పరీక్ష కేంద్రాల ఏర్పాటు...**
**–ఉదయం 9 నుండి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు...**
**–మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగును...**
**–నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి చిలుక రమణి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 22 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు జిల్లాలోని 15 పరీక్ష కేంద్రాలలో ప్రారంభంకానున్నయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి రమణి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు , మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 ల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరెండెంట్ , డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , ఫ్లైయింగ్ స్క్వాడ్ , సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించి పరీక్షలను పక్కడబందీగా జరిపేందుకు సమావేశం ఏర్పాటు చేసి పలు ఆదేశాలు జారీ చేసామన్నారు. పరీక్ష కేంద్రాలలోని పోలీస్ స్టోరేజ్ పాయింట్స్ కు ప్రశ్న పత్రములు పోలీస్ ఎస్కార్ట్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరములో 3593 రెండవ సంవత్సరములో 1975 మంది విద్యార్థులు పరీక్షకు ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళనకు గురికాకుండా 15 నిమిషాలముందే కేంద్రానికి చేరుకుని పరీక్షలు మంచిగా వ్రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని చిలుక రమణి తెలిపారు.

## నల్గొండలో మీడియాతో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నలగొండ పర్యటనకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ గత 17 నెలలుగా పాలన చేతకాక , కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతుంది.కమిషన్లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు , మంత్రులే కమిషన్లు లేనిదే పనులు జరుగడం లేదని స్వయంగా సాక్ష్యంగా చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో కమిషన్ల పాలన నడుస్తోంది.. ప్రజల పాలన కాదు.సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నా:ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలింది..8 మంది ప్రాణాలు కోల్పోయారు.అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా కాంగ్రెస్ పార్టీకి లేకపోయింది. మీ కమిషన్ల అరాటంతో మృతదేహాలను వెలికి తీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్ప లేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ది.నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది..ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు.కాంగ్రెస్ , బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకల పై దృష్టి సారించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారు. ఎప్పటికైనా న్యాయం , ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు.మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం మీది. తులం బంగారం ఏమైంది..? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి..? మీరు ఎంత నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు ముందున్నాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లతో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఇతర నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించార. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరి కానీ పారద్రోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. దేశానికి ఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వయోజన ఓటు హక్కు రక్షణ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. నేటి తరం యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని , దేశాభివృద్ధికి నేటి యువత మార్గదర్శకం కావాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య ఆకాంక్షించారు.


# 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు తెలిపారు. బుధవారం రోజు సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3600 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా తెలిపారు.

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డి దంపతులకు ఘన సన్మానం



**గజ్వేల్ మే 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ యాదవరెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి ఉమ దంపతులు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్ కొండపాక మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్. మైపాల్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. ఆర్ఎంపి భూపతి, కృష్ణ, రాము, కోటి స్వామి. యాదగిరి,ల్యాబ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం చేరిన మనోజ్ మృతదేహం



**-ఎమ్మెల్యే సత్యం నివాళి...**
**మల్యాల. వే 21( మన వార్త ప్రతినిధి)**
ఇటీవల పోలాండ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ మృతదేహం బుధవారం స్వగ్రామం మల్యాలకు చేరుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగ్రామంకు తరలించారు. ప్రయోజకుడై వస్తాడనుకున్న కొడుకు విగతజీవిగా రావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సాయంత్రం అంత్యక్రియలను నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మనోజ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. వారితోపాటు జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సొంత ప్రకాష్ రెడ్డి, బట్టు విజయ్, మిలిటరీ శీను, కంచర్ల లక్ష్మణ చారి ,నేరెళ్ల సతీష్ రెడ్డి ,కిషన్ రెడ్డి, అరుణ్ తో పాటు కడసారిగా చూసేందుకు వచ్చిన బంధువులు, స్నేహితులు మనోజ్ కు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి




**-వాహనాలు నడిపిన 11 మందికి ? 16,500/- వేల రూపాయల జరిమానా**
**గజ్వేల్ వే 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముత్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 16,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వేములవాడ బస్ డిపో మేనేజర్కి వినతిపత్రం అందించిన నర్సింహారెడ్డి



**కొడిమ్యాల మే 21 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల బి జె పి సీనియర్ నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి వేములవాడ ఆర్ టి సి డిపో మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించి వేములవాడ నుండి జగిత్యాల వెల్లే బస్సులు రామాకిష్టాపూర్ నుండి కొడిమ్యాల మాడల్ స్కూల్, అంగడిబజార్ మీదగా బస్సులు నడిపించాలని నిత్యం సూరంపేట్, కొనాపూర్, దమ్మాయిపేట, తిరుమలాపూర్ లాంటి సుమారు పది గ్రామాల ప్రజల ప్రయానికుల కష్టాలు తీర్చాలని వినతిపత్రం సమర్పించారు వారివెంట సంతోష్ పాల్గొన్నారు.

## ఐ కె పి సెంటర్ తనికి చేసిన అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**గజ్వేల్ మే 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గల ఐకేపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా వెంటనే లారీలను రప్పించి హమాలీలతో లారీలో వరిధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించినందుకు జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## మారుతున్న సాంకేతిక విద్యా విధానంతో బోధన చేయాలి



**-కవిత న్యాయమూర్తి..**
**జహీరాబాద్, మే 21 (మన వార్తా):** విద్యార్థినీ విద్యార్థులకు మంచి చెడులను సూచిస్తూ విద్యా బోధన చెయ్యాలని జహీరాబాద్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి గంట కవిత ఉపాధ్యాయులకు సూచించారు. జహీరాబాద్ లో జరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థులను ఆకట్టుకునేలా, వారిలో ఆసక్తి పెంచేలా విద్యాబోధన చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్త బోధన పద్ధతులను అధ్యయనం చేస్తూ, మూస విధానానికి స్వస్తి చెప్పాలన్నారు. రోజు రోజుకూ మారుతున్న సాంకేతిక విద్యా విధానం తో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా వినేలా క్రమ శిక్షణాగా ఉండేందుకు, ఉపాధ్యాయుల పైనే శ్రద్ధగా దృష్టి పెట్టేలా తమ అదీనంలోకి ఎలా తీసుకురావాలో పలు కిటుకులను న్యాయమూర్తి ఉపాధ్యాయులకు చెప్పారు. విద్యార్థులు మంచి విద్యావంతులుగా ఎదిగి సమాజంలో ఉన్నత వ్యక్తులుగా గుర్తింపు పొందే విధంగా, మన దేశ మహనీయులను ఆదర్శంగా చూపుతూ, వారి చరిత్రలను చెప్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసం పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజ్, మొగుడం పల్లి ఎంఈఓ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి



**ములుగు మే 21 మనవార్త**
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు,వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ,మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను ,మత్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని,వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని,రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా,నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు ,ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో , రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు,తహసిల్దారులు, ఎంపీడీవోలు,ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిత్రశ్మరణీయం..



**జమ్మికుంట/ హుజూరాబాద్, వే 21( మన వార్త ప్రతినిధి):**
దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు. దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్,చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు,దశరథం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**హనుమకొండ మే21(మనవార్త ప్రతినిధి):** రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారుల తో రాజీవ్ యువ వికాసం,ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని.క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు జిల్లాలో 10565 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు 50 వేల లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలచే ఎంపిక పూర్తి చేసి మే 24 వరకు తుది జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఇందుకు గాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు.ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష్యంగా ఎంచుకున్న 7675 పని దినాలకు గాను ఇప్పటివరకు 3645 పని దినాలు పూర్తి చేయడం జరిగిందని రుతుపవనాలు ముందే వచ్చే అవకాశం ఉన్నందున జూన్ 15 నాటికి లక్ష్యాన్ని అధిగమించి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం మరియు కిచెన్ షెడ్లు పనులు కూడా పూర్తి చేయాలని కిచెన్ షెడ్లలోని వ్యర్థ పదార్థాలు వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ మేన శ్రీను, పిడి హౌసింగ్ రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎల్డిఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు..



**జమ్మికుంట, మే 21( మన వార్త ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుట కొరకు ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు ఎంఈఓ హేమలత తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఐదు రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విద్యార్థులకు సులభతరంగా విద్యను బోధించేలా ఉపాధ్యాయులకు శిక్షణ. ఇస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా మూతపడిన పాఠశాలలను రీ ఓపెన్ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అందులో భాగంగా ఈనెల 20 నుండి 24 వ తేదివరకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి 65 మంది ఎస్ జీ టీ లు,8 మంది రిసోర్స్ పర్సన్లు పాల్గొంటున్నారని, కోర్స్ డైరెక్టర్గా తను వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు వేణుగోపాల్, రజాక్ పాషా,శ్రీనివాస్,సరిత,రాహుల్, రాజు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల అమ్మకాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**-సీఐ కిషోర్..**

**జమ్మికుంట/ఇళ్ళందకుంట..**

**మే 21( మన వార్త ప్రతినిధి)**పంట విత్తనాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రూరల్ సీఐ కిషోర్ సూచించారు.బుధవారం ఇళ్లందకుంట మండలం లోని ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ విత్తనాల దుకాణాలను రూరల్ సీఐ కిషోర్ వ్యవసాయ అధికారి దీపక్ కుమార్ తో కలిసి తనిఖీలు చేసారు.స్టాక్ వివరాలు మరియు నాణ్యత ప్రమాణాలు విషయం లో దుకాణలదారులకు పలు సూచనలు చేశారు.నకిలీ విత్తనాల అమ్మకం గురించి పలు హెచ్చరించారు.

## ఆకాల వర్షాలు గుంతల మాయంగా మారిన నాగారం, సుదన్ పల్లి రోడ్డు



**హసన్ పర్తి మే21( ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని నాగరం గ్రామంలో నాగరం నుండి సుదన్ పల్లి కి వెళ్ళే ప్రధాన రహదారి వరుసగా కురస్తున్న ఆకాల వర్షాలకు గుంతల మాయంగా మారీ, వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్నది వర్షాకాలం అపుడు రోడ్ల పరిస్థితి ఇంకా అధ్వానంగా మారే పరిస్థితి ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీని పై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించి రోడ్డు వేయవలసిందిగా ప్రజలు, వాహన దారులు, నాగారం, సుదనపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## హుజరాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి



**- ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి..**

**-బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు.**

**జమ్మికుంట/హుజురాబాద్, మే 21(వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా, వరంగల్ పెట్రోల్ పంపు చౌరస్తా, డిపో క్రాస్ రోడ్, కరీంనగర్ రోడ్డు లోని సైదాపూర్ రోడ్డు చౌరస్తా, జమ్మికుంట రోడ్డు ప్రభుత్వ హస్పిటల్ దగ్గర, ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు ఏర్పాటు చేయాలని 30 వ వార్డుబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు కోరారు. హుజురాబాద్ పట్టణంలో ఈ కూడళ్ల వద్ద ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎప్పుడు అధిక రద్దీతో ఉంటుందని, ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక్కొక్కసారి వాహనదారులు మృత్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. ఈరోజు అనగా బుధవారం నాడు జమ్మికుంట రోడ్డు అంబేద్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రవణ్ కుమార్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి కరీంనగర్ నుండి వరంగల్ వస్తున్న క్రమంలో హుజరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బైక్ పై వస్తున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీకొట్టడంతో శ్రవణ్ కుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. అలాగే గత కొన్ని నెలల క్రితం కరీంనగర్ రోడ్ సైదాపూర్ క్రాస్ రోడ్డువద్ద రాత్రి వైద్య శాఖలో పనిచేసే రమేష్ అనే అతడు కారు యాక్సిడెంట్ ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగింది, మరియు తెల్లవారుజామున ఉదయం 6 గంటల ప్రాంతంలో హుజరాబాద్ మున్సిపల్ మహిళ కార్మికురాలును కారు అదుపు తప్పి ఢీకొనడంతో ఆ మున్సిపల్ కార్మికురాలు అక్కడికక్కడే మరణించినది. గత రెండు సంవత్సరాల క్రితం అంబేద్కర్ చౌరస్తా వద్ద భాగ్యోదయ స్వీట్ హౌస్ యజమాని రోడ్డు యాక్సిడెంట్ అయి తీవ్ర గాయాలతో హాస్పిటల్లో మరణించినాడు. జూన్ మొదటి వారంలో కాలేజీలు, పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి. దీనితో ఈ చౌరస్తాల వద్ద కాలేజీ, పాఠశాల వ్యాన్లు బిజీగా తిరగనున్నాయి. అలాగే విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం కళాశాల పాఠశాలలకు వచ్చే క్రమంలో రోడ్లు దాటుతుండగా పలు వాహన ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు, విరగొట్టుకొని హాస్పిటల్ పాలైన సందర్భాలు ఉన్నాయి. హుజరాబాద్ బస్టాండ్ లో బస్సులు లోపటికి వెళ్లే క్రమంలో జమ్మికుంట రోడ్డు సైడ్ ఆటో స్టాండ్ ఉండడం ద్వారా ఆటోలు అక్కడ నిలపడంతో కరీంనగర్ నుండి వచ్చే వాహనాలకు, వాహనదారులకు చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. రాత్రిపూట కరీంనగర్ రోడ్డు హైవే నుండి వరంగల్ రోడ్డుకు వెళ్లే హెవీ వెహికిల్స్ బండలను తీసుకెళుతున్న క్రమంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మూలమలుపు తిరిగే క్రమంలో చాలా ఇబ్బందులు వాహనదారులు గురికావాల్సి వస్తున్నది. కాబట్టి హుజరాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కేసరి మధుకర్ రావు సంబంధిత జిల్లా అధికారులను, రోడ్డు, రవాణా శాఖ, ఆర్ అండ్ బి,పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను కోరారు.

## ఆనుమతులు లేని ప్రయివేట్ పాఠశాలపై చర్య తీసుకోవాలి



**-డిఈ ఓ కార్యాలయంలో వినతి పత్రం అందించిన భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్....**

**వేములవాడ మే 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ప్రైవేటు పాఠశాలలు ప్రారంభించి అడ్మిషన్స్ తీసుకుంటున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకోస్తున్నాయని అన్నారు..పర్మిషన్ రాక ముందే ఆయా పాఠశాలల గురించి సోషల్ మీడియాలో , హోర్డింగ్ ద్వారా,కరపత్రాలు ద్వారా ప్రచారాలు నిర్వహిస్తున్నారని..అలాగే సమ్మర్ క్యాంప్ పేరు చెప్పి క్యాంపు కు వచ్చిన వారికి అడ్మిషన్ ఫీజు ఫ్రి అంటూ పిల్లల తల్లి దండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు, ఇదంతా అధికారుల నిర్లక్ష్యం వల్లనే వారి పర్యవేక్షణ లోపం వల్లనే ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టనుసారంగా వ్యవరిస్తున్నారని అన్నారు, అలాగే కొన్ని ప్రయివేట్ పాఠశాలలు సెకండ్ బ్రాంచ్ పేరు మిద వేరువేరు భవనాలలో క్లాస్ లు నడిపిస్తున్నారు అని ఇదంతా అధికారులు చూసి చూడ నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు...ఇప్పటి అయిన అధికారులు అనుమతి లేని పాఠశాలాల పైన మరియు ఇష్టను సారంగా తొక పేర్లు తగిలిచ్చుకొని వేలల్లో పిజులు వసూలు చేస్తున్న ,పాఠశాల పై చర్యలు తీసుకోవాలనీ కోరారు లేని పక్షములో ఆయా పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో రంజిత్.మధు.సాయి తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం



**జమ్మికుంట, మే 21( మన వార్త ప్రతినిధి):**

చెత్తాచెదారంతో పూడుకుపోయి మురికి కాలు దుర్వాసన వేదజల్లుతుంది.పట్టణంలోని పాత ఐ ఒ సీ పెట్రోల్ బంక్ సమీపంలో మురికి కాలువ చెత్తా చెదారం,ప్లాస్టిక్ వ్యర్థాలతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది.మురికి కాలువ నిండా చెత్తా చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్ల తో మురికి కాలువ నిండి మురుగు నీరు పారకుండా నిలిచినప్పటికి కాలువలో పూడిక తీయించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ఈ మురికి కాలువ క్రమేణా కూడుకుపోతు ప్రధాన రహదారికి వరకు చేరి వాహన దారులకు ప్రమాదకర%శీ%గా మారింది.అధికారులు స్పందించకపోవడం తో వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాలువలో పూడిక తీయించి,రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఒకే చోట కలిసిన ఐదు తరాల కుటుంబ సభ్యులు



**వేములవాడ మే 21 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

**వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని తునికి వా**రి కుటుంబ సభ్యులు తునికి వారి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా ఐదు తరాల కుటుంభం సభ్యులు ఒకే చోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు . వారి కుటంబ సభ్యులతో రోజంతా సంతోషంగా గడిపారు . ఈ సందర్భ కుటుంబ పెద్ద తునికి రాజయ్య ఎల్లవ్వ కుమారుడు మాట్లాడుతూ.. నాలుగు ఐదు తరాల కుటుంబ సభ్యులమంతా ఒకే చోట కలవడం చాల సంతోషంగా ఉందన్నారు. మా చిన్న నాటి నుండి రుద్రవరం గ్రామంలోనే నివాసమున్నామని కానీ మధ్యమానేరు జలాశయం ద్వారా రుద్రవరం నుండి వెళ్ళిపోవాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు. కాల క్రమేణా కుటుంబ సభ్యులు ఒక్కొక్కరిగా దూరమయ్యామని సిద్ధిపేట హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని ఆవేదన చెందారు. కానీ బుధవారం రోజున అందరం ఒకే చోట చేరి పండగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో గడపడం చాల అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఐదు తరాల కుటంబ సభ్యులు ఒకే చోట కలిసి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారని చెప్పవచ్చు ఇలాంటి కార్యక్రమాలు కుటుంబ కలహాలను , మనస్పర్థల ను తొలగించి బంధువుల్లో ప్రేమను ఆప్యాయతను పెంచుతాయని వారు అన్నారు . మీకు కూడా ఇలాగే కలవాలనుందా అయితే ఇంకెందుకు ఆలస్యం మీ ఇంట్లో వాళ్లతో మాట్లాడి మీ కుటుంబ సభ్యలతో సంతోషంగా గడపండి